**From:** ssrsastrypraja@gmail.com
**To:** "Ramchander Vyasabhattu" <secy@tserc.gov.in>
**Sent:** Friday, February 28, 2025 6:14:56 PM
**Subject:** Fwd: ERC PETITION ABOUT 2025-26 ARR

---------- Forwarded message ---------
From: **Nava Telangana** <ntgeneraldesk@gmail.com>
Date: Fri, Feb 28, 2025 at 6:12 PM
Subject: ERC PETITION ABOUT 2025-26 ARR
To: Ssrsastry Praja <ssrsastrypraja@gmail.com>

కార్యదర్శి గారికి,
తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి
సర్వే నెంబర్-145-పి, విద్యుత్ నియంత్రణ్ భవన్
కళ్యాణ్ నగర్, జీటీఎస్ కాలనీ, హైదరాబాద్
తేదీ 28.02.2025
హైదరాబాదు
విషయం :- తెలంగాణ రాష్ట్ర ఉత్తర, దక్షిణ ప్రాంతాల విద్యుత్ పంపిణీ సంస్థల 2025-26 ఆర్థిక సంవత్సర వార్షిక ఆదాయ వ్యయాల ప్రతిపాదనలపై సలహాలు, సూచనలు, అభ్యంతరాలు, బహిరంగ విచారణలో పాల్గొనేందుకై అభ్యర్ధన.
ఆర్యా!!
తెలంగాణ రాష్ట్ర ఉత్తర, దక్షిణ ప్రాంతాల విద్యుత్ పంపిణీ సంస్థల 2025-26 ఆర్థిక సంవత్సర వార్షిక ఆదాయ వ్యయాల ప్రతిపాదనలపై పలు అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ, మరికొన్ని సూచనలు చేయదలిచాను. వాటిని పరిశీలించగలరు. ప్రభుత్వ, ప్రయివేటు రంగాల మధ్య పోటీ ఉన్నట్టయితే వినియోగదారులకు చౌకగా మరింత మెరుగైన సేవలు అందించవచ్చు. కానీ ఏనాడూ డిస్కంలు విద్యుత్ చార్జీలను తగ్గించిన దాఖలాలు లేవు. పెరుగుతున్న విద్యుత్ వినియోగం వల్ల అధిక ధరలకు పవర్ ఎక్సేంజ్ల నుంచి కరెంటును కొనాల్సి వస్తున్నదనే కారణం వాస్తవం. కానీ ప్రభుత్వ, ప్రయివేటు రంగాల పోటీ వల్ల తగ్గాల్సిన ధరలు ఎందుకు పెరుగుతున్నాయో డిస్కంలు వివరణ ఇవ్వాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుదల లేకుండా, డిస్కంల రెవెన్యూ లోటును భరిస్తామని ఏటా ఈఆర్సీకి హామీ ఇస్తున్నది. అదే సమయంలో ప్రభుత్వ శాఖల నుంచి డిస్కంలకు రావల్సిన విద్యుత్ బిల్లుల్ని చెల్లించట్లేదు. దీన్ని ఈఆర్సీ పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.
ఈ క్రింది ప్రశ్నలకు పరిగణనలోకి తీసుకొని, డిస్కంల ద్వారా సమాధానాలు రాబట్టి, తుది నిర్ణయం తీసుకోగలరు. సమాధానాలు తెలుగు ప్రతిని నాకు కూడా పంపగలరు.
1. టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థలు 2021-22, 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో ప్రయివేటు విద్యుదుత్పత్తి సంస్థలు, పవర్ ఎక్సేంజ్ల నుంచి స్వల్పకాలిక కొనుగోళ్ళ విధానం ద్వారా ఎన్ని మిలియన్ యూనిట్ల విద్యుత్ కొన్నారు? యూనిట్ విద్యుత్ కొనుగోలు గరిష్ట సగటు ధర ఎంతో వెల్లడించాలని విజ్ఞప్తి.
2. 2014 జూన్ నుంచి 2023 నవంబర్ వరకు విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించిన విధివిధానాల్లో (గైడ్లైన్స్) ఏమైనా సవరణలు చేశారా? చేస్తే... వాటి వివరాలు తెలుపగలరు.
3. రెండు డిస్కంల పరిధిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ఫిబ్రవరి నెలాఖరు నాటికి ప్రభుత్వ శాఖల విద్యుత్ బిల్లుల బకాయిలు ఎంత ఉన్నాయి? శాఖల వారీగా వివరాలు వివరాలు తెలుపగలరు. ప్రభుత్వ శాఖల బకాయిలను రాబటేందుకు రెండు డిసుంల సీఎమ్ డీలు తీసుకును నిర్ణయాలు ఏమిటి?

5. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి నెలాఖరు నాటికి (2024-25) రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు ఏ తరహా ఆర్థిక సహకారాన్ని అందించింది? పథకాల వారీగా ఆ వివరాలు తెలుపగలరు.
6. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ హామీతో డిస్కంలు తీసుకున్న అప్పులు ఎన్ని? వాటిని దేనికోసం వినియోగించారు?
7. గృహజ్యోతి పథకం అమలు వల్ల డిస్కంలకు రావల్సిన బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తున్నదా? ఏవైనా బకాయిలు ఉన్నాయా?
8. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకం కోసం డిస్కంలు సరఫరా చేస్తున్న కరెంటు ఎంత? ఆ వినియోగానికి సమానమైన మొత్తాన్ని ప్రభుత్వం రీయింబర్స్మెంట్ చేస్తున్నదా?
9. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నాటికి టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థల్లో అవినీతి నిరోధకశాఖకు పట్టుబడిన ఉద్యోగులు ఎందరు? వారిపై ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు? 10. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థలు తమ వార్షిక ఆదాయ అవసరాల

ప్రతిపాదనల్ని (ఏఆర్ఆర్) తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీ ఈఆర్సీ)కి ఎప్పుడు సమర్పించాయి? ఆలస్యంగా దాఖలు చేస్తే, ఎంత సొమ్మును జరిమానాగా చెల్లించారు? 11. గత ఏడాది ఏఆర్ఆర్లపై బహిరంగ విచారణ సందర్భంగా సీఎమ్డీలు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలయ్యాయి? అంతర్గత సామర్థ్యాన్ని ఎంతవరకు పెంచుకోగలిగారు?
12. ఉదయ్ స్కీం ద్వారా డిస్కంలకు రావల్సిన పూర్తి నిధులు వచ్చాయా? ఆ సొమ్మును బుక్ అడ్జెస్ట్మెంట్ చేశారా లేక డిస్కంలకు నగదు బదిలీ చేశారా?
పై విషయాలపై డిస్కంల వివరణ తీసుకొని, ఏఆర్ఆర్లపై మీ తుది నిర్ణయాన్ని ప్రకటించగలరు. దయచేసి నా పిటీషన్ను పరిగణనలోకి తీసుకొని, బహిరంగ విచారణలో మాట్లాడే అవకాశం కల్పించగలరు. సమాధానాలను తెలుగులో ఇవ్వగలరని విజ్ఞప్తి.

నా చిరునామా...
ఎస్ఎస్ఆర్ శాస్త్రి,
సీనియర్ జర్నలిస్ట్,
ప్లాట్ నెంబర్ 21/1, అజామాబాద్,
ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్లింగంపల్లి, హైదరాబాద్ - 500020
ఫోన్ నెంబర్ - 9490099086

కృతజ్ఞతలతో...
(ఎస్ఎస్ఆర్ శాస్త్రి)

Copies to : 1. Chief Engineer (RAC), TGSPDCL
2. Chief Engineer (IPC & RAC), TGNPDCL